పేద బాలికలను వసతి గృహంలో చేర్పించాలి

● ఆత్మకూరు(ఎం)ఎంపీపీ మంగమ్మాశ్రీశైలంగౌడ్

ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున ఎంపీపీ మంగమ్మ

ఆత్మకూరు(ఎం), జూన్ 16 : పేద బాలికలను మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో చేర్పించాలని ఆత్మకూరు(ఎం) ఎంపీపీ తండ మంగమ్మాశ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం అధికారి రాజాల్‌బాయి మాట్లాడుతూ.. 2024–2025 విద్యా సంవత్సరానికి గానూ ఆసక్తి గల బాలికలు ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉచితంగా ప్రవేశం పొందాలన్నారు. 3 నుంచి 10వ తరగతి వరకు ఆసక్తి కలిగిన వారు ఆధార్, రేషన్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ, బోనఫైడ్ సర్టిఫికెట్ జత చేసి ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9494444293, 9063496491 నంబర్లను సంప్రదించాలన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌పై కుట్రలు చేస్తే ఉద్యమిస్తాం

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్

ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున ఎంపీపీ మంగమ్మ

ఆత్మకూరు(ఎం), జూన్16 : మాజీ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కమిషన్ సాకుతో కేసీఆర్ ప్రతిష్టను తగ్గించేలా వ్యవహరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ కుట్రపూరిత విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు నాగరాజు, పరశురాములు, సతీశ్, విశాల్, నర్సింహారెడ్డి, మణికుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి : సీపీఎం

ఆత్మకూరు(ఎం)కూరెళ్లలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి భిక్షం

ఆత్మకూరు(ఎం), జూన్16 : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కూరెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. వృద్ధాప్య పింఛన్ 4 వేలు ఇస్తామని , దివ్యాంగులకు 6 వేలు ఇస్తామని హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే మర్చిపోయారని విమర్శించారు. హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 6 నెలలు గడుస్తున్నా వాటి ఊసే లేదన్నారు. ఇకనైనా హామీలను నెరవేర్చకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో గ్రామశాఖ కార్యదర్శి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, నాయకులు నర్సయ్య, రాజమల్లు, ఐలయ్య బుగ్గయ్య, ఆండాలు, లక్ష్మి, బాలమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీ

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సుదర్శన్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్

భువనగిరి అర్బన్, జూన్ 16 : కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆదివారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. పదేండ్లుగా కుల గణన చేపట్టకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. మతోన్మాద విధానాలను అవలంబిస్తూ దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ దేశంలో అనేక అల్లర్లు, దాడులకు పూనుకుంటుందన్నారు. గతంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి బీజేపీ మాట తప్పిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనూరాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఉత్తమ అధ్యక్షుడిగా కొండల్‌రెడ్డి

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఉత్తమ క్లబ్ అధ్యక్షుడిగా ప్రశంసాపత్రం అందుకుంటున్న పక్కీర్ కొండల్‌రెడ్డి

భువనగిరి అర్బన్, జూన్ 16 : రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఉత్తమ క్లబ్ అధ్యక్షుడిగా పక్కీర్ కొండల్‌రెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం భద్రాచలం జిల్లా కేంద్రంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్, అవార్డ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఉత్తమ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపికైన పక్కీరు కొండల్‌రెడ్డి, బెస్ట్ కార్యదర్శిగా ఎంపికైన ఎండీ అనీఫ్ రెహమాన్‌కు జిల్లా రోటరీ క్లబ్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్‌కు ఉత్తమ అవార్డు వచ్చేందుకు సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాసాయిపేట పాల సంఘం చైర్మన్‌గా కిష్టయ్య

యాదగిరిగుట్ట, జూన్ 16 : మాసాయిపేట కిసాన్ పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం చైర్మన్‌గా ఎర్రగుంట కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో వంటేరు ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇద్దరు డైరెక్టర్ల పదవీ కాలం ముగియడంతో నూతనంగా సగ్గు కిష్టస్వామి, పల్లపు భిక్షపతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బండకింది కృష్ణగౌడ్, ఇంద్రసేనారెడ్డి, మల్లేశ్, కేశవరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణస్వామి, చంద్రయ్య పాల్గొన్నారు,

ఆలయ అభివృద్ధిలో భాగమే గిరిప్రదక్షిణ రోడ్డు

- నేడు కొత్తగా మనుగడలోకి తెస్తున్నామంటున్న ప్రభుత్వం
- యాదగిరిగుట్ట ఆలయ గిరిప్రదక్షిణ రోడ్డుపై కాంగ్రెస్ రాద్ధాంతం
- ప్రభుత్వ తీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న భక్తులు

కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన గిరి ప్రదక్షిణ రోడ్డు

యాదగిరిగుట్ట, జూన్ 16 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగానే గిరి ప్రదక్షిణ రోడ్డును మహాద్భుతంగా నిర్మించగా భక్తులు స్వాతి నక్షత్ర సమయంలో గిరి ప్రదక్షిణలు చేస్తున్నారు. కొంత మేరకు పార్కింగ్ టైల్స్‌తోపాటు రోడ్డును మరమ్మతు చేయాల్సి ఉండగా.. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా మనుగడలోకి తీసుకొస్తున్నామని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందని భక్తులు పేర్కొంటున్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి పర్యటనలో భాగంగా 2021 జూన్ 21న అప్పటి సీఎం కేసీఆర్ ప్రత్యేకించి గిరి ప్రదక్షిణ రోడ్డును పరిశీలించారు. కొండపైకి వెళ్లే మొదటి ఘాట్‌రోడ్డు నుంచి రెండో ఘాట్‌రోడ్డు మధ్యలో గల గిరి ప్రదక్షిణ రోడ్డు ఎత్తుగా ఉండటంతో పాదయాత్ర చేసే భక్తులకు ఇబ్బందిగా మారుతుందని రోడ్డుకు సమాంతరంగా ప్రదక్షిణ రోడ్డు నిర్మించాలని ఆదేశించారు. పాదయాత్రతో వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగొద్దని వైటీడీఏ అధికారులకు సూచించిన నేపథ్యంలో ప్రస్తుతం నిర్మించిన ప్రదక్షిణ రోడ్డుకు పక్కనే కొండలను తొలగించి గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గుట్ట చుట్టూ ఎక్కడ కూడా ఎత్తుపల్లాలు లేకుండా రోడ్డుకు సమాంతరంగా ప్రదక్షిణ రోడ్డు నిర్మాణాలు సాగుతున్నాయి. చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించడంతోపాటు ఇరువైపులా అహ్లాదాన్ని పెంచేలా మొక్కలు, గార్డెనింగ్, నడిచేందుకు వీలుగా పార్కింగ్ టైల్స్ అమరిక పనులు సాగుతుండగా గుత్తేదారుల నిర్లక్ష్యంతో కొంతవరకు పనులు పెండింగ్ పడ్డాయి. ఇంతలోనే ప్రభుత్వం మారడంతో పనులు కాస్తా నిలిచిపోయాయి. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా దేవస్థానానికి కేటాయించ లేదు. కానీ, అప్పట్లో జరిగిన అభివృద్ధినే చూపిస్తూ.. కొత్తగా భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పడం గమనార్హం. కాగా, ఈ నెల 18న స్వాతి నక్షత్రం సందర్భంగా 5 వేల మందితో గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. గిరి ప్రదక్షిణలో రోడ్డుకు ఇరువైపులా లైటింగ్, పార్కింగ్ టైల్స్ పనులను ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఈఈ దయాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పాదరక్షలు లేకుండా నడిచే విధంగా పనులు చేపడుతుండగా దాదాపుగా పూర్తికావొచ్చాయి.

సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేద్దాం

● సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న పాత కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, జూన్ 16 : అధికారులు, సిబ్బందితోపాటు జిల్లా ప్రజలందరం సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుదామని నూతన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్‌లో జిల్లా 7వ కలెక్టర్‌గా ఆదివారం ప్రస్తుత కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ లందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది కలెక్టర్ పవార్‌కు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం, డీపీఓ సురేశ్‌కుమార్, డీపీఆర్‌ఓ రమేశ్, ఏఓ సుదర్శన్‌రెడ్డి , టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు జానీ మియా పాల్గొన్నారు.

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజస్ నందలాల్ పవార్‌ను సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దళిత వర్గాలను విస్మరించిన కేంద్రప్రభుత్వం

● సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట, జూన్16 : కేంద్ర ప్రభుత్వం దళిత వర్గాలను పూర్తిగా విస్మరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఎస్సీ సంక్షేమానికి నిధుల కేటాయింపు ఘననీయంగా తగ్గించిందని మండిపడ్డారు. ఆదివారం పట్టణంలో జరిగిన సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించని హక్కులను అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దళిత వర్గాలను చైతన్యం పర్చేందుకు ఈ నెల 18,19,20 తేదీల్లో పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, డీహెచ్ఈపీఎస్ రాష్ట్ర నాయకుడు ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి ఆదినారాయణ సస్పెన్షన్

భువనగిరి కలెక్టరేట్, జూన్ 16 : పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల మేరకు మండలంలోని చందుపట్లకు చెందిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వలందాస్ ఆదినారాయణను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడంతోపాటు పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తున్నాడని చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఫిర్యాదు మేరకు ఆదినారాయణను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 16 : రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని రాయగిరిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోటకు చెందిన మామిడి సాయికుమార్(21)బైక్‌పై హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో రాయగిరి వద్ద ఎదురుగా వస్తున్న తొర్రూరు డిపోకు చెందిన టీఎస్ 26జెడ్ 0036 ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, సాయికుమార్ ఘట్‌కేసర్‌లోని కేపీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఆయన మృతికి కచ్చితమైన కారణం తెలియాల్సి ఉందని, ఈ మేరకు మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించినట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి...

రామన్నపేట, జూన్16 : ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని దుబ్బాకలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రౌతు సోమేశ్వర్‌రావు(67) ఈనెల 15న తన బంధువులకు చెందిన టీఎస్ 30ఎల్ 0415 నంబర్ గల ట్రాక్టర్‌తో గ్రామంలోని కంబాలపల్లి శాంతినారాయణకు చెందిన ఇంటి బేస్‌మెంట్‌లో మట్టి నింపే పనికి వెళ్లాడు. ట్రాక్టర్‌లోని మట్టిని బేస్‌మెంట్‌లో పోస్తున్న క్రమంలో హైడ్రాలిక్ పైప్ నుంచి ఆయిల్ కారుతుండడం చూసి ట్రాక్టర్ దిగి పరిశీలిస్తుండగా ఇంజిన్ వెనక్కి జరిగింది. ఈక్రమంలో ఇంజిన్, బేస్‌మెంట్ మధ్యలో ఇరుక్కు పోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు శంకర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

డివైడర్ ఢీకొని యువకుడు...

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన చింతల శ్రవణ్(21)బైక్‌పై వెళ్తుండగా విజయవాడ హైవేపై పెద్ద అంబర్‌పేట్ వద్ద డివైడర్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల ఆర్థిక సాయం అందజేశారు.



పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థులు జన్మభూమి రుణం తీర్చుకోవాలి

● పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య

రామన్నపేట, జూన్ 16 : పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ జన్మభూమి రుణం తీర్చుకోవాలని పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. ఆదివారం మండలంలోని సిరిపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాలను ఆస్(అలుమినీ అసోసిసేయేషన్ ఆఫ్ సిరిపురం)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య స్వర్ణోత్సవాల పైలాన్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ.. ప్రజలు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు. జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్ మాట్లాడుతూ.. సిరిపురం ఉన్నత పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా, ఫలితాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. పాఠశాలలో వసతుల కోసం ఆస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 1974 నుంచి 2024 వరకు పూర్వ విద్యార్థులు రెండు వేల మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఆస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కార్యనిర్వాహక అధ్యక్షుడు బిట్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పున్న రమణవిశ్వం, ఉపాధ్యక్షుడు గంజి శ్రవణ్‌కుమార్, కోశాధికారి యేళ్ల సంజీవరెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేశ్, మాజీ ప్రజాప్రతినిధులు పున్న రామలింగం, అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నర్సింహ, మేక అశోక్‌రెడ్డి, బడుగు శంకరయ్య, గంజి రమేశ్, గాదె వెంకటేశ్, కట్టా నర్సింహారెడ్డి, జెల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

వందోసారి రక్తదానం

రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడిన వెంకటేశ్వర్‌రెడ్డి

రక్తదానం చేస్తున్న ఆత్మ డివిజన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

రాజాపేట, జూన్ 16 : మండలంలోని నెమిలె గ్రామానికి చెందిన ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర్‌రెడ్డి ఇప్పటి వరకు వందసార్లు రక్తదానం చేశారు. ఆదివారం తన పెద్ద కుమారుడు భరత్‌సింహారెడ్డి జన్మదిన పురస్కరించుకొని హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లోని కేర్ దవాఖానలో రక్తదానం చేశారు. తాను కుటుంబ సభ్యుల పుట్టిన రోజులతోపాటు ఎవరికైనా రక్తం అవసరం ఉంటే రక్తదానం చేస్తుంటానని, ఇప్పటివరకు వంద సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసి పలువురి ప్రాణాలు కాపాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

చేనేత పథకాలను పునరుద్ధరించాలి

● చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్

మోత్కూరు, జూన్ 16 : చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు త్రిఫ్ట్, చేనేత మిత్ర, చేనేత బీమా, నూలుపై సబ్సిడీ, వర్క్ షెడ్ లాంటి పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాలన్నీ ఆగిపోయి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య, పసునూరి లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవాన్ని సంతోషంగా జరుపుకోవాలి

● మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత

బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత

మోటకొండూర్, జూన్ 16 : మండల కేంద్రంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంతో జరుపుకోవాలని మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం క్షేత్రశుద్ధి, సంప్రోక్షణ, యాగశాల నిర్మాణం కార్యాక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. నేడు ఉదయం 5 గంటలకు వినాయకుడి పూజ, మహాసంకల్పం, దీక్షారాధన, హోమాలు, అభిషేకాలు, వస్త్రాలంకరణ, మధ్యాహ్నం 12 గంటలకు మహాపూర్ణహుతి, ఆశీర్వచనం, ఒంటి గంటకు కుంభాభిషేకం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పూజల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొననున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

భువనగిరిలో బస్ షెల్టర్ ప్రారంభం

బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న జైని మల్లయ్య కుటుంబ సభ్యులు

భువనగిరి అర్బన్, జూన్ 16 : పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా సమీపంలో జైని మల్లయ్య భార్య సునంద జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ఆదివారం ప్రారంభించారు. అలాగే అయ్యప్ప దేవస్థానం గోశాలకు వాటర్ ట్యాంక్, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వాటర్ ట్యాంక్, బాగయత్ స్కూల్‌లో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ సభ్యులు గంప శ్రీనివాస్, ఓరుగంటి పరమేశ్, మంచాల ప్రభాకర్, బల్లి సోమశేఖర్, జీడిగం లక్ష్మయ్య, చంద్రశేఖర్, సోమ బనారస్, మిత్తింటి భాస్కర్, పద్మాల ప్రభాకర్, తాటిపల్లి రవీందర్, కరుణాసాగర్, దేవా, రఘు, బాలేశ్, హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు మోహన్‌రెడ్డి, హిమాయతుల్లా, ఉస్మాన్ పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌తో భగత్‌సింగ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన భగత్‌సింగ్

రాజాపేట, జూన్ 16 : గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బీఆర్ఎస్‌వీ రాజాపేట మండలాధ్యక్షుడు ఠాకూర్ భగత్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌కు పూల బొకే అందజేశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కొండం మహేందర్‌రెడ్డి, ఠాకూర్ బీకంసింగ్ ఉన్నారు.

22న పోచంపల్లిలో మండల స్థాయి ప్రజావేదిక

భూదాన్